# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 4 | సంచిక: 158 | పేజీలు: 6 | వెల: రూ.3/- | బుధవారం 16 సెప్టెంబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి

# సింగపూర్ మాస్టర్ ప్లాన్

### ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి సింగపూర్ మాస్టర్ ప్లాన్.. నిజాం వారసత్వ సంపదను పునరుద్ధరించండి

### ఫ్యూచర్ సిటీలో ఆగా ఖాన్ యూనివర్సిటీని ఏర్పాటు చేయండి

### ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్‌తో రేవంత్ భేటీ.. గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని సీఎం రేవంత్ వినతి

**హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్‌లోని తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్–Vతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా సమావేశమ య్యారు. ఈ భేటీలో మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సలహా దారు రామకృష్ణారావు, వివిధ శాఖల ఉన్నతా ధికారులు, ఆగా ఖాన్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఇటీవల దివంగతులైన ప్రిన్స్ రహీమ్ తండ్రి ఆగా ఖాన్–IV మృతి పట్ల సీఎం సంతాపం తెలిపారు. హైదరాబాద్‌తో ఆగా ఖాన్ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, తెలంగాణ వారసత్వ సంపద పునరుద్ధరణలో ఫౌండేషన్ పోషిస్తున్న పాత్రను కొనియాడారు. శాసనమండలి భవనం, కుతుబ్ షాహీ టూంబ్స్ అభివృద్ధిలో ఫౌండేషన్ అందించిన సహకారాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు.



**మూసీ పునరుజ్జీవనం, చారిత్రక భవనాల పునరుద్ధరణ**

మూసీ నది పునరుజ్జీవనం ద్వారా నైట్ ఎకానమీని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని సీఎం వివరించారు. ఈ పరివాహక ప్రాంతంలోని చారిత్రక ఆధారాలైన సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణకు ఆగా ఖాన్ ఫౌండేషన్ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉస్మానియా ఆసుపత్రికి గోషామహల్‌లో నూతన భవనం నిర్మిస్తున్నామని, ప్రస్తుతం ఉన్న పాత భవనాన్ని వారసత్వ సంపదగా గుర్తించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పునరుద్ధరించాలని కోరారు.

శంషాబాద్ విమానాశ్రయం సమీపంలో 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టుపై ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్ ఆసక్తి కనబరిచారు. దీనిని 15 వేల ఎకరాల గ్రీన్ జోన్‌తో నెట్–జీరో సిటీగా తీర్చిదిద్దుతున్నామని, సింగపూర్ కంపెనీ మాస్టర్ ప్లాన్ రూపొందిస్తోందని సీఎం వెల్లడించారు. ఇప్పటికే అమెజాన్ వంటి అంతర్జాతీయ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు ప్రారంభించాయని వివరించారు. ఫ్యూచర్ సిటీలో ఆగా ఖాన్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా ఈ సందర్భంగా ప్రతిపాదించారు.

**తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానం**

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, దేశ జీడీపీలో రాష్ట్ర వాటాను 10 శాతానికి పెంచుతామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా డిసెంబర్ 7 నుంచి మూడు రోజుల పాటు భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా నిర్వహించనున్న 'తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు హాజరు కావాల్సిందిగా ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్‌ను ఆహ్వానించారు.



## రేవంత్‌తో ఎలాంటి

# విభేదాలు లేవు

### కొండా సురేఖను బర్తరఫ్ చేయడం బాధాకరమే

### టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ పార్టీ అంతర్గత వ్యవహారాలు, ఇటీవలి పరిణామాలపై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, తనకు మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని, పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు."పార్టీ క్రమశిక్షణే అత్యంత ప్రధానం. ఏఐసీసీ నిర్దేశించిన హద్దులు, పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలో ఏమైనా సమస్యలు ఉంటే అంతర్గత వేదికలపై చర్చించుకోవాలని సూచించారు. విషయాలను బహిరంగంగా మాట్లాడి క్రమశిక్షణ ఉల్లంఘిస్తే అధిష్ఠానం ఉపేక్షించదని స్పష్టం చేశారు.రేవంత్‌రెడ్డితో కలిసి ప్రజా సంక్షేమం విస్తరణ, తెలంగాణలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. తమ మధ్య గ్యాప్ ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని కోరారు.కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతోనే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. సాధారణ కార్యకర్తలకు సైతం పార్టీలో కీలక పదవులు దక్కుతున్నాయని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నేతలు, కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు.



## 22-ఏ నిషేధిత భూముల జాబితాపై

# ప్రభుత్వం కసరత్తు

### నేడు అసెంబ్లీలో చర్చించేందుకు సిద్ధం

### సాయంత్రం అందుబాటులో ఉన్న మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం

**హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత ఉదయం)**

22–ఏ నిషేధిత భూముల జాబితాపై తెలంగాణ ప్రభుత్వం కీలక కసరత్తు చేస్తోంది. రేపు అసెంబ్లీలో 22–ఏ భూముల అంశంపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం ఇవ్వనున్నందున సీఎం పలువురు మంత్రులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ ఎంసీహెచ్ఆర్డీ క్యాంపు కార్యాలయంలో జరుగుతున్న ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. 22–ఏ జాబితాలో ఉన్న భూముల విషయంలో ప్రజలు, భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. నిషేధిత జాబితాలో ఉన్న భూములను పరిశీలించి అర్హమైన భూములను జాబితా నుంచి తొలగించడం, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించే మార్గాలపై మంత్రులతో సీఎం చర్చించినట్లు సమాచారం. అదేవిధంగా భూముల రిజిస్ట్రేషన్ల విషయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపైనా సమాలోచనలు చేసినట్లు సమాచారం.

రేపటి అసెంబ్లీ చర్చలో ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని వెల్లడించేలా ఇప్పటికే వివిధ శాఖల నుంచి అందిన సమాచారం, 22–ఏ భూములకు సంబంధించిన వివరాలను సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. మంత్రుల నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటూ అసెంబ్లీలో ఇవ్వాల్సిన సమాధానంపై తుది కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద 22–ఏ నిషేధిత భూముల జాబితా ప్రక్షాళన, భూ యజమానుల సమస్యల పరిష్కారం, రిజిస్ట్రేషన్లకు ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించే అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించింది.

గతంలో 22ఏ భూముల విషయంలో జరిగిన పరిణామాలు, ప్రస్తుతం ఉన్న సమస్యలు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సభలో ..మిగతా 2లో

# నా పీఆర్‌ఓపై కాంగ్రెస్ గూండాల దాడి




### తెలంగాణ పోలీసులపై నమ్మకం పోయింది

### ఇక న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం

### సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లో ముసుగు వీరులు దాడికి పాల్పడ్డారన్న కేటీఆర్

### పీఎస్ బయట, లోపల ఉన్న సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్ లోని సైఫాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో తన పీఆర్ఓ మహేశ్ మాణిక్య, పీఏ మహేందర్ రెడ్డిపై దాడి చేశారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. యూనిఫాంలో ఉన్న పోలీసు అధికారుల సమక్షంలోనే ముసుగులు ధరించిన 15 మంది గుండాలు లోపలికి చొరబడి పక్కా ప్రణాళికతో ఈ దాడికి పాల్పడ్డారని... రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ వైఫల్యానికి ఇది నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి, హోంమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రౌడీ రాజ్యంలా మారిందని, అణచివేతకు తలొగ్గని ప్రతీ పౌరుడికీ భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులే ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.అసెంబ్లీ గేటు ఘటనకు సంబంధించి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఉన్నప్పటికీ, రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే విచారణ పేరుతో ఉదయాన్నే స్టేషన్‌కు పిలిపించి చీకటి పడే వరకు కాలయాపన చేసి ..మిగతా 2లో

## పసుపు నీళ్ల వివాదంలో నిందితులను

# అరెస్టు చేయొద్దు: హైకోర్టు

### అరెస్టులపై పోలీసుల తీరును తప్పుబట్టిన హైకోర్టు



**హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభాత ఉదయం)**

ఎర్రవల్లి పసుపు నీళ్ల వివాదంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేయొద్దని ధర్మాసనం ఆదేశించింది. కేవలం నోటీసులు ఇచ్చి దర్యాప్తు కొనసాగించాలని పోలీసులకు స్పష్టం చేసింది.ఏడేళ్లలోపు శిక్ష పడే సెక్షన్ల కింద కేసులు నమోదైనప్పుడు నిందితులను ఎలా అరెస్టు చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ఈ విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నాయని గుర్తుచేసింది. వాటిని పక్కనపెట్టి అరెస్టులకు ఎలా వెళతారని పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించవద్దని హెచ్చరించింది.మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ ఉన్న ఎర్రవల్లి ప్రాంతంలో కాంగ్రెస్ నిర్వహించిన నిరసన కార్యక్రమం తర్వాత ఈ వివాదం మొదలైంది. నిరసన జరిగిన ప్రాంతాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు పసుపు నీళ్లతో శుద్ధి చేశారు. ఈ ఘటన రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.ఈ వ్యవహారంపై కాంగ్రెస్ నేతలు, స్థానికుల ఫిర్యాదులతో పోలీసులు కేసు నమోదు చేశారు. వివిధ సెక్షన్ల కింద కేసులు పెట్టారు. నిందితులను అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించడంతో వారిలో కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిపిన ధర్మాసనం.. నిందితుల అరెస్టుపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. తదుపరి చర్యలను నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని పోలీసులను ఆదేశించింది.



# పరస్పర గౌరవం, ప్రయోజనం, సున్నితత్వం పాటిద్దాం

### శత్రువులం కాదు... మనం భాగస్వాములం

### జిన్‌పింగ్‌తో భేటీలో భారత్ ఆందోళనలు ప్రస్తావించిన ప్రధాని మోదీ

### వివరాలు వెల్లడించిన భారత విదేశాంగ శాఖ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 (ప్రభాత ఉదయం)**

న్యూఢిల్లీలో జరుగుతున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాలు పరస్పరం ఆందోళనలను అర్థం చేసుకుని, సున్నితత్వంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ ఉద్ఘాటించినట్లు భారత విదేశాంగ శాఖ (ఎంఈఏ) వెల్లడించింది.ఈ భేటీకి సంబంధించిన వివరాలను విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మంగళవారం మీడియాకు వివరించారు. "పరస్పర గౌరవం, పరస్పర ప్రయోజనం, పరస్పర సున్నితత్వం" అనే మూడు ప్రధాన సూత్రాల ప్రాతిపదికన ద్వైపాక్షిక సంబంధాలు ముందుకు సాగాలని ..మిగతా 2లో

# విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో భవిష్యత్ తరాలకు మెరుగైన జల వ్యవస్థలు

## జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఇంజినీర్స్ డే

## ప్రస్తుత--మాజీ ఇంజినీర్ల ఆత్మీయ సమ్మేళనం...పదవీ విరమణ చేసిన సీనియర్ ఇంజినీర్లకు ఘన సన్మానం









**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15 (ప్రభాత ఉదయం)**

భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఇంజినీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంజినీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జలమండలి ప్రస్తుత, మాజీ, పదవీ విరమణ చేసిన ఇంజినీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని విశ్వేశ్వరయ్య సేవలను స్మరించుకున్నారు.

జలమండలి ఎండీ అశోక్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని ఇంజినీర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జలమండలికి విశేష సేవలందించి పదవీ విరమణ చేసిన సీనియర్ ఇంజినీర్లను ఘనంగా సన్మానించారు. ప్రస్తుత, మాజీ ఇంజినీర్లు తమ అనుభవాలు, జ్ఞాపకాలను పంచుకున్నారు. హైదరాబాద్ జల వ్యవస్థల అభివృద్ధిలో విశ్వేశ్వరయ్య చూపిన దూరదృష్టిని ఈ సందర్భంగా సీనియర్ ఇంజినీర్లుగుర్తుచేసుకున్నారు. వరద నియంత్రణ, తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలు, గ్రావిటీ ఆధారిత నీటి సరఫరా వ్యవస్థలు శతాబ్ద కాలం తరువాత కూడా సేవలందిస్తుండటం ఆయన ఇంజినీరింగ్ ప్రతిభకు నిదర్శనమని పేర్కొన్నారు.

నగర విస్తరణతో తాగునీటి అవసరాలు పెరిగి మంజీరా, సింగూరు, కృష్ణా, గోదావరి వంటి వనరుల వరకు జలమండలి నీటి సరఫరా వ్యవస్థ విస్తరించిందన్నారు. గత తరాలు నిర్మించిన మౌలిక వసతులను పరిరక్షిస్తూ, మారుతున్న అవసరాలకు అనుగుణంగా స్థిరమైన, నాణ్యమైన వ్యవస్థలను భవిష్యత్ తరాలకు అందించడం నేటి ఇంజినీర్ల బాధ్యత అని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలను అందిపుచ్చుకుని తక్కువ నిర్వహణ వ్యయంతో దీర్ఘకాలం ప్రజలకు ఉపయోగపడే వ్యవస్థల రూపకల్పనపై యువ ఇంజినీర్లు దృష్టి పెట్టాలని సీనియర్ ఇంజినీర్లు సూచించారు. విశ్వేశ్వరయ్య దూరదృష్టి, నిబద్ధత, ప్రజాప్రయోజన దృక్పథాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

పరిశోధన--ఆవిష్కరణలపై ప్రత్యేక ప్రదర్శన:

ఈ కార్యక్రమంలో డిఎంఆర్ఎల్ (డీఆర్డీఓ) సీనియర్ శాస్త్రవేత్త ఫణి సూర్యకిరణ్ పాల్గొని ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రభుత్వ సంస్థల్లో పరిశోధన--అభివృద్ధి వ్యవస్థల పనితీరు, నూతన సాంకేతికతలపై పరిశోధన, ఆవిష్కరణలను క్షేత్రస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడం తదితర అంశాలను వివరించారు. పరిశోధన ఆధారిత ఆవిష్కరణలు సంస్థల పనితీరు, సేవల నాణ్యతను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి సైబరాబాద్ ఈడీ సంతోష్, ఆపరేషన్ డైరెక్టర్లు నారాయణ, ప్రభు, సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ మహేష్ కుమార్, రెవెన్యూ డైరెక్టర్ కిరణ్ కుమార్, మాజీ డైరెక్టర్లు డా. రామేశ్వర్ రావు, ఎంబి ప్రవీణ్ కుమార్, వీఎల్ ప్రవీణ్ కుమార్, శ్రీధర్ బాబు, రవి, స్వామి, అమరేందర్ రెడ్డి, వినోద్ భార్గవ, ఇంజినీర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, పదవీ విరమణ చేసిన ఇంజినీర్లు, అధికారులు పాల్గొన్నారు.







# నా పీఆర్‌ఓపై కాంగ్రెస్ గూండాల దాడి

మొదటి పేజీ తరువాయి...

ఈ కుట్రకు తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ గుండాలు ఈ దాడికి పాల్పడ్డారా? లేక పోలీసులే మఫ్టీలో ముసుగులు వేసుకుని వచ్చారా? అనే దానిపై నిజాలు బయటకు రావాలంటే తక్షణమే సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్టేషన్ లోపల, బయట ఉన్న సీసీటీవీ ఫుటేజీని వెంటనే భద్రపరచాలని, గాయపడిన తన సిబ్బందికి రక్షణ కల్పించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ చర్యలను నిరసిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని 'ఎక్స్' వేదికగా ట్యాగ్ చేస్తూ 'వెల్‌డన్ కాంగ్రెస్' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## 22-ఏ నిషేధిత భూముల జాబితాపై

# ప్రభుత్వం కసరత్తు

మొదటి పేజీ తరువాయి...

వివరించే అవకాశం ఉంది. అదే విధంగా అసెంబ్లీలో 22ఏ అంశాన్ని ఎలా ప్రస్తావించాలి, ప్రతిపక్షాల విమర్శలకు ఏ విధంగా సమాధానం ఇవ్వాలనే దానిపైనా మంత్రులతో చర్చించినట్లు తెలుస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న భూ అక్రమాల అంశాన్ని కూడా రేపు సభలో ప్రస్తావించాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. 22ఏ భూముల వ్యవహారంలో అసలు సమస్యకు కారణాలేంటి? గతంలో భూముల కేటాయింపులు, రిజిస్ట్రేషన్లు ఎలా జరిగాయి? ఎవరి హయాంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు? అనే అంశాలను సభా వేదికగా సీఎం వివరించే అవకాశం ఉంది. మొత్తంగా 22ఏ భూముల అంశంపై రేపటి అసెంబ్లీ చర్చకు ముందే రేవంత్ రెడ్డి మంత్రులతో కసరత్తు చేసినట్లు సమాచారం. ఒకవైపు ప్రభుత్వ నిర్ణయంపై స్పష్టత ఇవ్వడంతోపాటు, మరోవైపు నిజంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్యులకు వెసులుబాటు కల్పించేలా పరిష్కార మార్గాలను అన్వేషించిన్నట్లు తెలుస్తోంది.

## యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ ఛార్జీలు ఖరారు..

## కస్టమర్లపై భారం లేదన్న ఎన్‌పీసీఐ

**రూ. 2,000 దాటిన మర్చంట్ పేమెంట్లపై 0.4 శాతం ఛార్జీ**

**వినియోగదారులకు ఎలాంటి అదనపు భారం ఉండదు**

**పీ2పీ, రూ. 2000 లోపు వ్యాపార చెల్లింపులు ఎండీఆర్ పరిధిలోకి రావు**

**ఈ ఛార్జీలను వ్యాపారులే భరించాల్సి ఉంటుంది**

**వ్యక్తిగత యూపీఐ లావాదేవీలు పూర్తిగా ఉచితం**

**రైల్వే, ఇంధనం వంటి కేటగిరీలకు ప్రత్యేక ఛార్జీలు**

**స్పష్టం చేసిన ఎన్‌సీపీఐ**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 (ప్రభాత ఉదయం)**

దేశవ్యాప్తంగా విస్తృతంగా వినియోగంలో ఉన్న యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలపై నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) కీలక ప్రకటన చేసింది. వ్యాపారులకు చేసే చెల్లింపులపై కొన్ని రుసుములను ప్రవేశపెట్టినప్పటికీ, ఆ భారం వినియోగదారులపై పడదని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం కోట్లాది మంది యూపీఐ వినియోగదారులకు పెద్ద ఊరటనిస్తోంది. ఎన్‌పీసీఐ తాజా నిబంధనల ప్రకారం, వ్యాపార చెల్లింపులలో (మర్చంట్ పేమెంట్స్) రూ. 2,000 దాటిన లావాదేవీలపై 0.4 శాతం రుసుము వర్తిస్తుంది. అయితే, ఈ ఛార్జీని కస్టమర్ల నుంచి వసూలు చేయకుండా వ్యాపారులే భరించాల్సి ఉంటుంది. గరిష్ఠంగా ఈ రుసుము రూ. 300 మించకుండా పరిమితి విధించారు. దీనివల్ల సాధారణ వినియోగదారులు తమ జేబు నుంచి ఎలాంటి అదనపు మొత్తం చెల్లించాల్సిన అవసరం లేదు. మొత్తం పీ2ఎం (పర్సన్ టు మర్చంట్) లావాదేవీల్లో 95 శాతానికి పైగా రూ. 2,000 లోపే ఉండటం వల్ల చిన్న వ్యాపారులపై కూడా ఎటువంటి ప్రభావం ఉండదని ఎన్‌పీసీఐ పేర్కొంది. క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులు, వ్యాలెట్లతో పోలిస్తే సవరించిన ఈ యూపీఐ ఎండీఆర్ రుసుములు చాలా తక్కువని వెల్లడించింది.

## బీఎల్ఓ విధులతో

# అంగన్వాడీ టీచర్లపై పెరుగుతున్న భారం

**అంగన్ వాడీ టీచర్లను బీఎల్ఓ విధుల నుండి తొలగించాలి**



**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15(ప్రభాత ఉదయం)**

బీఎల్ఓ (ఎస్ఐఆర్) విధులతో అంగన్వాడీ టీచర్లపై తీవ్రమైన పని భారం పడిందని, దీంతో అంగన్వాడీ కేంద్రాల్లో విద్యాబోధనతో పాటు పోషకాహార సేవలు కూడా దెబ్బతింటున్నాయని అంగన్వాడీ టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 10వ తేదిన గద్వాల్ పట్టణం అంబేద్కర్ నగర్ పోలింగ్ బూత్ నంబర్ 237లో బీఎల్ ఓ విధులు నిర్వహిస్తున్న అంగన్ వాడీ టీచర్ విజయ అధికారుల ఒత్తిడి తట్టుకోలేక గుండెపోటుతో మృతి చెందింది. దీంతో మంగళవారం గద్వాల జిల్లా ఐడిఓసి కార్యాలయం ముందు టీన్ జీఓ అధ్యక్షురాలు ఇందిర, వీరమ్మ, వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో అంగన్ వాడీ టీచర్లు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంగన్ వాడీ టీచర్లపై అదనపు బారం వేయొద్దని కోరారు. అంగన్ వాడీ టీచర్లకు బీఎల్ఓ డ్యూటిని తప్పించాలని కోరారు. సాధారణంగా చిన్నారులకు ఆటలు, పాటలు, అక్షరాభ్యాసం, ప్రాథమిక విద్య బోధించే అంగన్వాడీ టీచర్లు ప్రస్తుతం బీఎల్ఓ విధుల కోసం ఇల్లు--ఇల్లు తిరగాల్సి వస్తోందని చెబుతున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు బీఎల్ఓ విధుల్లోనే ఉండాల్సి వస్తోందని, అంగన్వాడీ కేంద్రానికి వెళ్లే అవకాశం లేక పిల్లలకు బోధన అందించలేకపోతున్నామని టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకేసారి రెండు బాధ్యతలు నిర్వహించడం వల్ల తీవ్ర మానసిక ఒత్తిడికి, ఆరోగ్య సమస్యలకు గురవుతున్నామని, కుటుంబానికి కూడ సమయం కేటాయించలేకపోతున్నామని తెలిపారు. అంగన్వాడీ సిబ్బందిపై అదనపు విధుల భారం పెంచడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పని ఒత్తిడిని తగ్గించాలని, అంగన్వాడీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్ల తో కూడిన వినతిపత్రాని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో యూనియన్ అధ్యక్షురాలు ఇందిర,వీరమ్మ వెంకటేశ్వరమ్మ,గిరిజ,లక్ష్మీరంగమ్మ, వెంకట్రావమ్మ, పద్మజ,వనజాక్షి, లక్ష్మీ, సుమేధ,రాజేశ్వరీ లు మదన్ మోహన్, మంజుల, పుష్ప , జిల్లాలోని అంగన్వాడి టీచర్ లు ఆయాలు పాల్గొన్నారు

# పరస్పర గౌరవం, ప్రయోజనం, సున్నితత్వం పాటిద్దాం

మొదటి పేజీ తరువాయి...

ప్రధాని మోదీ చైనా అధ్యక్షుడికి స్పష్టం చేశారని ఆయన తెలిపారు. భారత్‌కు ఉన్న కీలక ఆందోళనలను కూడా ఈ సందర్భంగా ప్రధాని ప్రస్తావించినట్లు జైస్వాల్ పేర్కొన్నారు. మరోవైపు, ఈ సమావేశంపై చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ స్పందిస్తూ, ఇరు దేశాలు పరస్పరం శత్రువులు కాదని, భాగస్వాములుగా కొనసాగాలనే ఏకాభిప్రాయానికి వచ్చాయని తెలిపారు. ఈ భేటీలో కుదిరిన అత్యంత కీలకమైన అంశం ఇదేనని ఆయన అభివర్ణించారు. సరిహద్దుల్లో శాంతి, సుస్థిరతలను కాపాడేందుకు ఇరువురు నేతలు అంగీకరించినట్లు ఆయన వెల్లడించారు. భారత్ చైనాకు శత్రువు కాదని, ఒక భాగస్వామి అని ప్రధాని మోదీ పేర్కొన్నట్లు చైనా మీడియా కథనాలు వెల్లడించాయి. చైనాతో తమ విధానం ఏ ఇతర దేశం ప్రభావంతోనూ ముడిపడి ఉండదని మోదీ స్పష్టం చేసినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. కాగా, 2027లో బ్రిక్స్ కూటమికి చైనా అధ్యక్షత వహించనుంది.



# గ్రామాల్లోకి ఆర్టీసీ బస్సు రాకతో 8 ఏళ్ల నిరీక్షణకు తెర

**5 గ్రామాలకు పునరుద్ధరణ కానున్న టీజీఎస్ఆర్టీసీ బస్సు సౌకర్యం**

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15(ప్రభాత ఉదయం)**

గద్వాల నియోజకవర్గంలోని ఐదు గ్రామాల ప్రజల ఎనిమిదేళ్ల రవాణా కష్టాలు త్వరలోనే తీరనున్నాయి. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కొండాపురం గ్రామ సర్పంచ్ ఎస్. పవన్ కుమార్ రెడ్డి మంగళవారం గద్వాల డిపో మేనేజర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గత 8 సంవత్సరాలుగా కేటిదొడ్డి మండలం కొండాపురం,వెంకటాపురం,పాగుంట,ముసల్దొడ్డిఇర్కిచేడు గ్రామాలకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాలను సర్పంచ్ డీఎం దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండ, ఈ మార్గంలో బస్సు నడపడం ద్వారా ఆర్టీసీకి వచ్చే రాబడి వివరాలను, రూట్ మ్యాప్‌ను వివరించారు. సర్పంచ్ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన డీఎం, రాబోయే 20 రోజుల్లోగా ఈ ఐదు గ్రామాలకు బస్సు సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు.




# జీవో-97 రద్దు చేయాలని పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళన

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15(ప్రభాత ఉదయం)**

పాలిటెక్నిక్ విద్యను నిర్వీ ర్యం చేయడంతోపాటు ప్రైవేటీకరణ దిశగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 97 జీవోను రద్దు చేయాలని గద్వాలలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు డిమాండ్ చేశారు. మంగళవారం గద్వాల మండలం గోనుపాడు వద్ద ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ముందు విద్యార్థులు బైఠాయించి నిరసన చేపట్టారు. శక్తి వద్దు.. పాలిటెక్నిక్ ముద్దు అనే నినాదంతో విద్యార్థుల భవిష్యత్తు కోసం తమ పోరాటం కొనసాగుతుందని వెల్లడించారు. ప్రభుత్వం వెంటనే జి ఓ 97ను రద్దు చేసి, పాలిటెక్నిక్ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్య ప్రమాణాలను మరింత మెరుగుపరచాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా ఇతర శిక్షణ కోర్సులతో అనుసంధానం చేయడం సరికాదన్నారు. ఈ నిర్ణయం వల్ల పాలిటెక్నిక్ విద్యార్థుల విద్యాప్రమాణాలు, ఉన్నత విద్యా అవకాశాలు, ఉపాధి అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి తగిన బడ్జెట్ కేటాయించకుండా విద్యా వ్యవస్థను ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

## ఒత్తిడి సుడిగుండంలో 'ఐటీ' ప్రాణాలు: ఐదంకెల జీతాల చాటున మౌన రోదదన!

**శేరిలింగంపల్లి : సెప్టెంబర్ 15, (ప్రభాత ఉదయం)**



ఆత్మహత్యకు పాల్పడిన ఐటీ ఉద్యోగి యశ్వంత్ ఫైల్ ఫోటో .

అది ఐటెక్ సిటీ వెలుగుల వెనుక దాగున్న చేదు నిజం. నెలాఖరుకు ఖాతాలో పడే ఐదంకెల జీతం, మెరిసే ఐడీ కార్డులు, ఏసీ రూముల హోదాలు... బయటి ప్రపంచానికి కనిపించే రంగుల కలలు ఇవి. కానీ ఆ మెరుపుల వెనుక ఎంతటి ఊపిరాడని ఒత్తిడి, నిద్రలేని రాత్రులు, మానసిక నరకం దాగున్నాయో చాటిచెప్పే మరో విషాద సంఘటన హైదరాబాద్ నగరంలోని మాదాపూర్ లో ఐటి ఉద్యోగి బలవన మరణం కలచివేసింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాలు ఇలావున్నాయి. శ్రీకాకుళం జిల్లా పాత పట్నానికి చెందిన 23 ఏళ్ల యశ్వంత్ భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో హైదరాబాద్ వచ్చి, గచ్చిబౌలిలోని ప్రముఖ డెలాయిట్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా చేరాడు. అయ్యప్ప సొసైటీలోని అవాస కో-లివింగ్ హాస్టల్‌లో ఉంటూ కెరీర్‌లో ఉన్నత శిఖరాలకు చేరాలనుకున్న ఆ యువకుడి ఆశలు 10 రోజులకే నూరేళ్లు నిండాయి. వర్క్ ప్రెజర్ తట్టుకోలేక ఆరోగ్యం సహకరించక హాస్టల్ భవనం పైనుంచి దూకి ప్రాణాలు తీసుకున్నాడు.

**కార్పొరేట్ మాయాజాలం.. కరిగిపోతున్న నూరేళ్ల ఆయుష్షు**

లక్షల జీతం... కొండంత ఒత్తిడి.. ఐటీ ఉద్యోగం అనగానే సమాజంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుంది. కానీ ఆ జీతంతో పాటు వచ్చే టార్గెట్లు డెడ్‌లైన్లు, నైట్ షిఫ్టులు ఉద్యోగుల మానసిక ప్రశాంతతను పూర్తిగా హరించివేస్తున్నాయి.

**ఆరోగ్యం వర్సెస్ ఆఫీస్ పని:**

తీవ్రమైన పని ఒత్తిడి వల్ల చిన్న వయసులోనే బిపి, షుగర్, గుండె సమస్యలు, డిప్రెషన్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. యశ్వంత్ కూడా ఆత్మహత్యకు కొద్దిసేపటి ముందే బ్లడ్ చెకప్ చేయించుకున్నాడంటే అతడు ఎంతటి శారీరక, మానసిక వేదన అనుభవించాడో అర్థం చేసుకోవచ్చు.

ఏకాంతం చంపేస్తోంది: సొంత ఊళ్లను, కంటికి రెప్పలా చూసుకునే తల్లిదండ్రులను వదిలేసి హాస్టల్ గదులకే పరిమితమవుతున్న యువతకు తమ బాధను పంచుకోవడానికి కూడా సరైన మనుషులు కరువవుతున్నారు.

23 ఏళ్ల వయసంటే జీవితాన్ని ఇప్పుడిప్పుడే నిర్మించుకోవాల్సిన కాలం అలాంటి వయసులో కన్నవారికి కొండంత అండగా ఉండాల్సిన బిడ్డలు కార్పొరేట్ ఒత్తిడికి బలైపోతుంటే ఆ కడుపుకోత వర్ణనాతీతం. కంపెనీలు కేవలం ఉత్పాదకతనే కాకుండా తమ ఉద్యోగుల మానసిక ఆరోగ్యాన్ని, జీవితాలను పట్టించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. రూ. లక్షల జీతం ఉన్నా ప్రశాంతత లేని జీవితం వేస్ట్ అని, ఎంతటి పెద్ద సమస్యకైనా చావు ఒక్కటే పరిష్కారం కాదని ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాలి. యశ్వంత్ ఆత్మహత్య ప్రతి ఉద్యోగికి ఓ కనిప్పు కావాలి. మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చస్తున్నారు..

## రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లలో

# ఘనంగా వినాయక చవితి వేడుకలు


గణేష్ నగర్ బంగారు మైసమ్మ దేవాలయం ఆవరణలో ప్రతిష్టించిన గణనాధుని కి తొలి పూజలు చేస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్


కుటుంబ సభ్యులతో వినాయకుణ్ణి దర్శించుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్


రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో వినాయక ఉత్సవ కమిటీ నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు

**బుద్వేల్, సెప్టెంబరు 15 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ సర్కిల్ లో సోమవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడలా వినాయక మండపాలను ఏర్పాటు చేసి గణనాధులను ప్రతిష్ఠించారు. రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండపాల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నారు. పత్తికుంట, పల్లెచెరువుల వద్ద నిమజ్జనాల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాజేంద్రనగర్ డీసీపీ ఎస్. శ్రీనివాస్ పర్యవేక్షణలో ఏసీపీ తుల శ్రీనివాస్, రాజేంద్రనగర్, మైలార్దేవుపల్లి, అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ లు వెంకటేశ్, శ్రీనివాస్, సీతయ్య ల ఆధ్వర్యంలో మండపాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు


బుద్వేల్ శ్రీ శివ సాయి కాలనీ లోని సుంకర రామ్మోహన్ రావు నివాసంలో వినాయక పూజలు

చేశారు. ఆయా బస్తీలలో జరిగిన


రాజేంద్రనగర్‌లో భక్తులకు దర్శనమిస్తున్న త్రిశూలాదీశుడు

వినాయక చవితి వేడుకలలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కన్వీనర్ వై.శ్రీధర్, కొలన్ సుభాష్ రెడ్డి, సామ ఇంద్రపాల్ రెడ్డి, బొక్క బాల్ రెడ్డి, ఎన్ మల్లారెడ్డి, ఎం. రామేశ్వర్ రావు, ఎం కొమురయ్య, పి.మల్లేశ యాదవ్, మాజీ కార్పొరేటర్ లు తోకల శ్రీనివాస్ రెడ్డి, పి అర్చన జయప్రకాశ్, ఎం సంగీత గౌరీశంకర్ తో పాటు వివిధ పార్టీల నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి. ఎర్రోళ్ల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు


బుద్వేల్ శ్రీ శివ సాయి కాలనీ లో....... ఎం గోపాల్ రెడ్డి, సి ఇంద్రసేనా రెడ్డి లు


గగన్ పహాడ్ లో గణనాధుని కి పూజలు చేస్తున్న బీ ఆర్ ఎస్ నాయకులు ఎర్రోళ్ల యాదయ్య కుటుంబ సభ్యులు


హైదర్ గూడ లో బీ ఆర్ ఎస్ నాయకులు కొలను సుభాష్ రెడ్డి, తదితరులు


లబ్ది దారులకు డిజిటల్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్. చిత్రంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సామ ఇంద్రపాల్ రెడ్డి, టి ప్రేమ్ గౌడ్, ఎన్ ధనుంజయ లు

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ

**బుద్వేల్, సెప్టెంబరు 15 (ప్రభాత ఉదయం)**



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మం గళవారం డిజిటల్ (స్మార్ట్) రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా డిజిటల్ రేషన్ కార్డులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజేం ద్రనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా 1,23,000 ల మందికి పాత రేషన్ కార్డులు ఉ న్నాయన్నారు. వారం దరికి స్మార్ట్ డిజిటల్ కార్డులను అందజేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డులు లేని పేదలు తిరిగి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. దీని ద్వారా 60 వేల మంది కొత్తగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ తహసీల్దార్ బొమ్మ రాములు, సరూర్నగర్ సర్కిల్ పౌర సరఫరాల శాఖ అధికారి పుల్లయ్య, గండిపేట్, శంషాబాద్ రెవెన్యూ అధికారులు, నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డి, టి ప్రేమ్ గౌడ్, ఎన్ ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.


ఇన్స్ పెక్టర్ వెంకటేష్ ను కలసి హమార ప్రసాద్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తున్న గుర్రంపల్లి శామల్ రాజ్

## డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా మాట్లాడిన....హమార ప్రసాద్ పై చర్యలు తీసుకోవాలి

### గుర్రంపల్లి శామల్ రాజ్

**బుద్వేల్, సెప్టెంబరు 15 (ప్రభాత ఉదయం)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కల్పిత నాయకుడని, దేశ వ్యతిరేకి అని అవమాన పరిచే విదంగా హమార ప్రసాద్ అనే వ్యక్తి సామాజిక మాద్యమాలలో దుష్ప్రచారం చేస్తున్నారని, అతనిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బహుజన్ ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రంపల్లి శామల్ రాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మం గళవారం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ వెంకటేశ్ ను కలసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహిళా హక్కుల కోసం తన మంత్రి పదవినే గడ్డిపోచల వదిలేసిన త్యాగమూర్తి అని గుర్తు చేసుకున్నారు. అంబేద్కర్ ను అవమానపరిచే విదంగా మాట్లాడిన హమార విదంగా మాట్లాడారని, అతనిపై ప్రసాద్ కోట్లాది మంది అంబేద్కర్ అభిమానులను అవమానించే చర్యలు తీసుకోవాలన్నారు.



## బి.ఎల్.ఏ, బి.ఎల్.ఓ లు సమన్వయంతో పని చేయాలి

**ప్రతి ఒక్కరి ఓటు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలి**

**బూత్ ఇన్చార్జిల సమావేశంలో పండాల సతీష్ గౌడ్**

**కూకట్ పల్లి,సెప్టెంబర్ 15(ప్రభాత ఉదయం)**

ఎస్.ఐ.ఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై ఫతేనగర్ డివిజన్ లో బూత్ ఇన్చార్జిల సమావేశం నిర్వహించారు.ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ బి.ఎల్.ఏ , బి.ఎల్.ఓ లతో చర్చించారు.ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎస్.ఐ.ఆర్ లో భాగంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలో ఓటర్లకు వచ్చిన నోటీసులపై ఈరోజు ఫతేనగర్ డివిజన్ లోని 5 బూతుల ఇన్చార్జిలకు పలు సూచనలు చేశారు. నోటీసులు వచ్చిన ప్రతి ఒక్కరిని గుర్తించి, వారికి సంబంధించిన డాక్యుమెంట్లతో బిఆర్ఎస్ పార్టీ బి.ఎల్.ఏ ల సహకారంతో ప్రతి ఒక్కరి ఓటు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ అర్హులైన ఒక్క ఓటరు కూడా మిస్ కాకుండా, ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వచ్చేలా చూడాలని, దీని కోసం మన పార్టీ బి.ఎల్.ఏ లు బి.ఎల్.ఓ లతో సమన్వయం చేసుకుని పని చేయాలని బూత్ ఇన్చార్జిలకు దిశా నిర్దేశం చేశారు. నోటీసులు వచ్చిన వారి జాబితాను సంబంధిత ఫారాలతో పాటు ఇన్చార్జిలకు అందజేశారు.ఈ సమావేశంలో 5 బూత్ లెవెల్ ఇన్చార్జిలు, మాజీ అధ్యక్షులు కంచి బిక్షపతి తూము జగదీష్,డేవిడ్,అన్వర్ జావేద్,నాగేష్ మల్లేష్, కుమారి పాల్గొన్నారు.



## అధికార మదంతో కళ్లు మూసుకుపోయిన కాంగ్రెస్ పాలకులు

**గద్వాల ఎమ్మెల్యే బండ్లకుపార్టీలు మారడంపై ఉన్న శ్రద్ధ.. రైతుల ప్రాణాలపై లేదు: టీఆర్ఎస్ నాయకులు గొంగళ్ల రంజిత్ కుమార్**

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15(ప్రభాత ఉదయం)**

"24 గంటల ఉచిత కరెంట్ ఇస్తామని గద్దెనెక్కి, ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నోట్లో మట్టి కొడుతోందని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొంగళ్ల రంజిత్ కుమార్ ఆరోపించారు. హామీల పేరుతో ఓట్లు దండుకుని, అధికారంలోకి వచ్చాక రైతులను నడిరోడ్డుపై బలిపీఠం ఎక్కిస్తున్నారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గద్వాల నియోజకవర్గంలో కరెంటు కోతలు, లో ఓల్టేజ్ విద్యుత్ సమస్యలను నిరసిస్తూ మంగళవారం గద్వాల పట్టణం నదీ అగ్రహారం రోడ్డులో గల విద్యుత్ సబ్‌స్టేషన్ ఎస్ఈ కార్యాలయం ముందు తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వ్యవసాయానికి 24 గంటల నిరంతరాయ ఉచిత నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు.కాంగ్రెస్ పాలనలో ఉచిత విద్యుత్ దేవుడెరుగు, ఉన్న విద్యుత్ కూడా సరిగ్గా అందడం లేదు అని లో-వోల్టేజ్ , అర్ధరాత్రి వేళల్లో ఇచ్చే అరకొర విద్యుత్ వల్ల వ్యవసాయ మోటార్లు కాలిపోయి రైతులపై ఆర్థిక భారం పడుతోందని అన్నారు. రైతులు రాత్రి వేళల్లో పాములు, పురుగుల మధ్య పొలాల వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. గతంలో అమలైన రైతు బీమా పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రీమియం చెల్లించకపోవడం వల్ల బాధితులకు పరిహారం అందడం లేదు అని, అలాగే పూర్తిస్థాయిలో పంట రుణమాఫీ వర్తింపజేయకుండా రైతులను వంచించారు అని మండిపడారు.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి కేవలం స్వార్థ రాజకీయాలు, పార్టీలు మారడంపై ఉన్న ధ్యాస నియోజకవర్గ అభివృద్ధిపై గానీ, రైతుల సమస్యలపై గానీ లేదు అని ఆరోపించారు. అధికార పార్టీలో ఇద్దరు నేతల మధ్య ఉన్న ఆధిపత్య పోరు వల్ల గ్రామాలు చీకటిలో మగ్గుతుంటే, పాలకులు మాత్రం అధికార వెలుగుల్లో ఊరేగుతున్నారు అని అన్నారు.విద్యుత్ కోతలు, లో-వోల్టేజ్, మోటార్ల కాలిపోవడం వంటి సమస్యలకు ప్రభుత్వం తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో రైతులను, ప్రజలను ఏకం చేసి ఉద్యమాన్ని ఉదృత్తం చేస్తామని హెచ్చరించారు.రైతుల సమస్యలపై తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులకు 24 గంటల ఉచిత, నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యుత్ శాఖ ఎస్ఈ టీఆర్ఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బుచ్చిబాబు, రంగస్వామి, వెంకట్రాములు, విష్ణు, గోవిందు, బలరాం నాయుడు,రవి,సలీం,సుభాష్, లక్ష్మన్న, గోపాల్,మీసాల కిష్టన్న, చిన్న రాముడు, జమ్మన్న,విజయ్,భీమన్ గౌడ్, దయాకర్, వెంకటేష్,అమ్రేష్, వాసు, నర్సింహా,సర్వేష్,రాము, మల్దకల్, ఆంజ నేయులు, కార్యకర్తలు, రైతులు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యుత్ కార్యాలయంలో విఘ్నేశ్వరుడి పూజలు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 14(ప్రభాత ఉదయం)**

శివరాం పల్లి లోని విద్యుత్ సిఎస్ సి కార్యాలయంలో శ్రీ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా విగ్నేశ్వర ప్రతిమను నెలకొల్పి పూజలు ప్రారంభించారు. సోమవారం కార్యాలయ సిబ్బంది ప్రసాద్, సత్యనారాయణ రెడ్డి, సందీప్ రెడ్డి, శంకర్, ఆంజనేయులు, హరికృష్ణ లు పూజలు నిర్వహించారు.


శివరాంపల్లిలోని విద్యుత్ కార్యాలయంలో విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహిస్తున్న ఉద్యోగులు

# అంధకారంలో అంజయ్య నగర్ డివిజన్

# వీధి దీపాలు లేక భయం భయం!

**డిసి బాలకృష్ణకు వినతిపత్రం అందజేసిన నాయకులు ఆంజనేయులు సాగర్**

**రాత్రి వేళల్లో భద్రత కరువు.. అసాంఘిక శక్తులు, గంజాయి విక్రేతల అడ్డాగా కాలనీలు**

**ఇటీవలే హత్య ఘటన.. అయినా కదలని యంత్రాంగం!**

**శేరిలింగంపల్లి : సెప్టెంబర్ 15, (ప్రభాత ఉదయం)**

అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని కాలనీలు అంధకారంలో మగ్గుతున్నాయి. వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర భయాందోళనల మధ్య గడుపుతున్నారు. ఈ తీవ్రమైన సమస్యపై అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ నేతృత్వంలో కాలనీ వాసులు మంగళవారం డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణను కలిసి



మాదాపూర్ సర్కిల్ డీసీకి వినతిపత్రం అందిస్తున్న అంజయ్య నగర్ కాలనీ వాసులు..

మరోసారి వినతిపత్రం సమర్పించారు.

**కళ్ళు తెరిచేది ఎప్పుడు?.. వీధి దీపాలు వెలిగేది ఎప్పుడు?**

గత వారమే ఇదే సమస్యపై డీసీకి వినతిపత్రం ఇచ్చినా అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదని ఆంజనేయులు సాగర్ మండిపడ్డారు. కాలనీలలో చీకటిని ఆసరాగా చేసుకుని అసాంఘిక శక్తులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని బహిరంగంగా గంజాయి విక్రయాలు సాగిస్తూ వీధులను అడ్డాలుగా మార్చుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల అంజయ్య నగర్ కాలనీలో ఒక దారుణ హత్య ఘటన చోటుచేసుకోవడంతో స్థానికులు మరింత భయపడిపోతున్నారు. రాత్రి వేళల్లో మహిళలు, చిన్నారులు, వృద్ధులు బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. ప్రాణభయంతో గడుపుతున్నా అధికారుల్లో చలనం లేకపోవడం పట్ల కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున నిరసనలు తప్పవని హెచ్చరించారు. అంజయ్య నగర్, సిద్ధిక్ నగర్, రాజీవ్ నగర్, గుల్షన్ నగర్ కాలనీలలో వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేసి, ప్రజల భద్రతను కాపాడాలని నాయకులు డిమాండ్ చేశారు. దీనిపై డీసీ బాలకృష్ణ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను వెంటనే ఆదేశించి వీధి దీపాల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంజయ్య నగర్ కాలనీ అధ్యక్షుడు నరసింహ సాగర్, నాయకులు పి. లక్ష్మయ్య, రవీందర్, కృష్ణ సాగర్, డి. తిరుపతయ్య సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి







## ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

### వాడవాడలా జిల్లా కేంద్రం, గ్రామాల్లో పూజలందుకుంటున్న గణనాథులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15(ప్రభాత ఉదయం)**

గద్వాల నియోజకవర్గంలో వాడవాడలా ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో గణనాథులు పూజలందుకుంటు న్నారు. రెండో రోజు మంగళవారం గణేష్ మండపాలలో ప్రతిష్టించిన గణనాథులకు ప్రతినిత్యం మండప నిర్వాహ కులు, స్థానిక ప్రజలు విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. జిల్లా కేంద్రంతో పాటు పట్టణాలలో, గ్రామాలలో, వాడవాడలా ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన మండపాల్లో వినాయకుడు విభిన్న రూపాల్లో కొలువుదీరి పూజలందుకు న్నాడు. మిరుమిట్లు గొలిపే విద్యుద్దీప కాంతులు, భారీ సెట్టింగులతో మండపాలు, విభిన్న



రూపాలలో గణపతులు భక్తుల విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పలు మండపాలలో ప్రతిష్టించిన గణనాథులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి, వైస్ చైర్మన్ శంకర్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్, బీజేపీ,టీఆర్ఎస్ , కాంగ్రెస్, రాజకీయపార్టీల నాయకులు, మాజీ ప్రజాపతినిధులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వరున్ని భక్తిశ్రద్ధలతో పూజిస్తే పాపాలు తొలగిపోతాయని వారు అన్నారు. ఆ గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. ప్రజలంతా వినాయకుని కృపతో ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో జీవించాలని ప్రార్థించారు.

# గణపతి నవరాత్రులను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

### మూసాపేట్ మాజీ కార్పొరేటర్,నవయువక యూత్ అసోసియేషన్ అధ్యక్షులు తూము శ్రావణ్ కుమార్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాత ఉదయం)**



గణపతి నవరాత్రి ఉత్సవాల ప్రారంభం సందర్భంగా మూసాపేట్ నవయువక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుని వద్ద మూసాపేట్ మాజీ సర్పంచ్, నవయువక యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకులు తూము శ్రీనివాస్ రావు, మూసాపేట్ మాజీ కార్పొరేటర్, నవయువక యూత్ అసోసియేషన్ అధ్యక్షులు తూము శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథులకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తూము వేణు, తూము వెంకటేష్, తూము నర్సింగ్, తూము శ్రీనివాస్, వినయ్, శ్యామ్, బాబు రావు, వేణు, వాసు, రాము, శ్రీధర్ వెంకటేష్, శ్రీనివాస్, నోముల సుందర్, మనోజ్, గణేష్, రాహుల్, సచిన్, రాము, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




# కేటీ దొడ్డి మండల ఉప సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**కేటీ దొడ్డి, సెప్టెంబర్ 15 (ప్రభాత ఉదయం)**

ఉపసర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బోట్ల కార్తీక్ ఆదేశాల మేరకు, జోగులాంబ గద్వాల జిల్లా ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు నాగరాజు అధ్యక్షతన మంగళవారం కేటీదొడ్డి రైతువేదికలో నిర్వహించిన ఉపసర్పంచ్‌ల సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కేటిదొడ్డి మండలం ఉపసర్పంచ్ ల అధ్యక్షులుగా మల్లేష్ గౌడ్ (గువ్వలదిన్నె) ,ఉపాధ్యక్షులుగా బి.ఆంజనేయులు(సిద్దోనిపల్లి) , వర్కింగ్ ప్రెసిడెంట్గా వీరన్న గౌడ్,కన్వీనర్లుగా ఆంజనేయులు, లాలప్ప, జయన్న, గోవిందు లను ఎన్నుకున్నారు.

# బేరంకుదరకనే ఉపయోగంలోకి తేవడంలేదు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 15 (ప్రభాత ఉదయం)**




కరీంనగర్ కార్పొ రేషన్ నగరపాలకసంస్థ కొత్తగా కొను గోలు చేసిన శానిటేషన్ వాహనాలువినియోగం లోకి తీసు కురాకపోవడం పై అను మానాలు వ్యక్తమౌతున్నాయి.ఏడు నెలల నుంచికోర్టు ట్యాంక్ ఆవరణలోనే వృథాగా ఉన్నాయి. ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే క్రమంలో బేరంకుదరకనే ఉపయోగం లోకి తేవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**కొత్త వాహనాల కొనుగోలు**

నగరంలో శానిటేషన్ పనులకు కొత్తగా స్వచ్ఛ ఆటోలు, ట్రాక్టర్లుకొనుగోలు చేశారు . స్వచ్ఛట్రాక్టర్ల వినియోగం లోకితీసు కొచ్చారు. ఆట్రాక్టర్లపై డ్రై వర్లను నియమిం చే సమయం లోనూశానిటేషన్ అధికారులు కొందరు పోస్టు లు అమ్ముకున్నట్లు , రూ .35 వేలు ఇస్తేనే డ్రైవర్ గా నియమించారనే ఆరోపణలు వచ్చాయి. స్వచ్ఛ ఆటోల్లో కొన్ని వినియోగం లోకితీసుకురాగా, ఐదుఆటోలు గత ఏడు నెలలుగా కోర్టు ట్యాంక్ ఆవరణలో వృథాగా పడిఉండడం ఇప్పుడు వివాదంగామారింది. ఇటీవల రెండు ఫాగింగ్ ఆటోలుకొనుగోలు చేశారు. ప్రస్తుతం వ్యాధుల సీజన్ కావడం తో పారిశుధ్యవాహనాల వినియోగం అధికంగా ఉంటుంది. రూ .90 లక్షలు పెట్టి కొనుగోలుచేసిన వాహనాలను వినియోగం లోకి తేకపోవడం విమర్శలకు దారితీస్తోం ది.

**బేరంకు దరకనే.**

బల్దియా డబ్బుతో కొనుగోలు చేసిన స్వచ్ఛ ఆటోల నిర్వహణ భారం పడకుండా, ప్రైవేట్ వ్యక్తులుకు అప్పగిం చాలనే ఆలోచనలో ఉన్న తాధికారు లు ఉన్నట్లు సమాచారం . ప్రైవేట్ వ్యక్తులుప్రతి ఇంటి నుంచి రూ 50 వసూలు చేస్తుంటారు . మున్సిపల్ ఆటోలు వసూలు చేయవు. నగరపాలకసంస్థ నుంచి నేరుగా కొనుగోలు చేసిన ఆటోలను కూడా ప్రైవేట్ వ్యక్తులకుఅప్పగించేందుకుచేస్తున్నప్రయత్నంపక్కదారిపడుతున్నట్లుగాకనిపిస్తోంది. ఆటోడీజిల్, డ్రైవర్,చెత్త సేకరణ కోసం రూ 50 వసూలుచేసే విధానాన్ని అమలుచేసేందుకు అధికారులుమొగ్గు చూపుతున్నారు. ఉన్నతాధికారుల నిర్ణయాన్ని తమకు అనుకూలంగా మలుచుకొన్నకొంతమంది అధికారులు అవినీతికి తెరతీశారని కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు. ఆటోఅప్పగిం చాలంటే రూ.లక్ష కార్పొరేషన్లో డిపాజిట్ చేయాలని, రూ.లక్ష తమకు ఇవ్వాలం టూబేరం సాగుతున్నట్లు ఆరోపణలున్నాయి. బేరం కుదరక, కొన్ని ఆటోలను నెలల తరబడి వృథాగాఉంచుతున్నట్లు ప్రచారంసాగుతోంది..

**సర్దార్ రవీం దర్ సిం గ్, మాజీ మేయర్**

స్వచ్ఛ ఆటోలను ప్రైవేట్ వ్యక్తులకు రూ 2 లక్షలకు అమ్ముకుంటున్నారని మాజీ మేయర్ సర్దార్రవీందర్ సింగ్ ఆరోపించారు. కోర్టుట్యాంక్ ఆవరణలోని వాహనాలను పరిశీలించారు .కొత్తగాకొను గోలు చేసిన వాహనాలు ప్రారంభం కాకముందే మరమ్మతులకుపోయేలాఉన్నాయన్నారు. ఓవైపు దోమలు విజృంభిస్తుంటే మరోవైపు ఫాగింగ్ మిషన్లు ప్రారంభించకపోవడంఏంటని ప్రశ్నించారు . నగరపాలకసంస్థ కమిషనర్ ఈ వ్యవహారం పై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు .



# ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలి: ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

### పటాన్‌చెరు, జేపీ కాలనీ డివిజన్లలో గణనాథునికి ప్రత్యేక పూజలు

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 15( ప్రభాత ఉదయం) :**

విఘ్నేశ్వరుని కృపాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆకాంక్షించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు , జేపీ కాలనీ డివిజన్ల పరిధిలో పలు కాలనీలు, బస్తీలలో ప్రతిష్టించిన గణపతి మండపాలను ఆయన సందర్శించారు.మండపాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేదపండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ. పటాన్‌చెరు నియోజకవర్గంలో శాంతిభద్రతలు వర్ధిల్లాలని, రైతులు, కార్మికులు, సకల జనులు సంతోషంగా ఉండాలని లంబోదరుడిని వేడుకున్నట్లు తెలిపారు. భక్తులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు రాబోయే 11 రోజుల పాటు ఎలాంటి ఆడంబరాలకు పోకుండా భక్తిశ్రద్ధలతో, నియమనిష్ఠలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. కాలనీలలో పరస్పర సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ బాధ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# చెట్లపోతారంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుని పూజలు

### భక్తిశ్రద్ధలతో పూజలు.. భారీగా తరలివచ్చిన గ్రామస్తులు.

**పటాన్ చెరు, సెప్టెంబర్ 15 (ప్రభాత ఉదయం)**

గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని చెట్లపోతారం గ్రామంలో 'ఫ్రెండ్స్ యూత్' ఆధ్వర్యంలో ప్రతిష్టించిన విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండపాన్ని విద్యుద్దీపాలు, పూలమాలలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ గణనాథునికి విశేష అభిషేకాలు, పూజలు, అర్చనలు నిర్వహించి మహా మంగళహారతి సమర్పించారు. లంబోదరుడిని దర్శించుకునేందుకు గ్రామస్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారికి కొబ్బరికాయలు కొట్టి, మొక్కులు తీర్చుకున్నారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భక్తులు ప్రార్థించారు.ఫ్రెండ్స్ యూత్ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు, ఇతర సౌకర్యాలను పర్యవేక్షించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున తీర్థప్రసాదాల వితరణ చేపట్టారు. గణపతి నామస్మరణలతో చెట్లపోతారంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, పరిసర ప్రాంతాల ప్రజలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.



# రామకృష్ణ కాలనీలో ఘనంగా గణపతి నవరాత్రులు

### పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలి

### రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురం రెడ్డి

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వీధిలో గణపతి నవరాత్రుల ఉత్సవాలు రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్, గణేష్ ఆర్కే యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి యూత్ కమిటీ సభ్యులు కమిటీ సభ్యులు నందు, అశ్విత్, రోహిత్, రిత్విక్, డాక్టర్ క్రాంతి కుమార్, కళ్యాణ్, చంగల్ రెడ్డి, జి ప్రసాద్, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, సుధాకర్, మహిళలు మంజుల లక్ష్మి, అన్నపూర్ణ, సుభాషిని, సునీత, కరుణ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సుమారు 500 మంది మహిళలు, పిల్లలు, పెద్దలు పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు తీసుకొని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రతి రోజు సాయంత్రం 7:30 నుండి పూజలు నిర్వహిస్తామని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకోవాల్సిందిగా కోరుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, మహిళలకు, కమిటీ సభ్యులకు, యూత్ కమిటీ సభ్యులకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా అధ్యక్షుల పురేందర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# చికిత్స పొందుతు వ్యక్తి మృతి

### తన చావుకు పోలీసులే కారణమంటూ సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్న మృతుడు

### శవాన్ని ఇంటి ముందు పెడితే కఠిన చర్యలు తీసుకుంటాం: గద్వాల ఎస్ఐ హెచ్చరిక

### గద్వాల పోలీసుల అత్యుత్సాహంపై మృతుడి కుటుంబ సభ్యుల మండిపాటు

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15(ప్రభాత ఉదయం)**

భార్య మెట్టినింటికి రాలేదని తన పిల్లలను తన నుండి దూరం చేశారని మనస్తాపం చెందిన ధరూర్ మండలం బూరెడ్డిపల్లి గ్రామనికి చెందిన వడ్ల నరేష్ ఆచారి (32) అనే వ్యక్తి ఈనెల 5న హైదరాబాద్ లో పెట్రోల్ పోసుకుని నిప్పటించుకున్నాడు. ఈ క్రమంలో తీవ్రంగా గాయపడిన నరేష్ చికిత్స పొందుతూ సోమవారం(ఈనెల 14న) ఉ దయం మృతి చెందాడు. తన భార్యను తన నుండి దూరం కావడానికి గద్వాలకు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ కారణమని ఆరోపిస్తు రెండు నెలల క్రితం గద్వాలలోని వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించాడు. గద్వాల్ ఏఆర్ కానిస్టేబుల్ తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని తన భార్యను పంపించాలని జిల్లా పోలీసు అధికారులకు విన్నవించుకున్నాడు. ఈ క్రమంలో రెండు సార్లు గద్వాల జిల్లా కేంద్రంలో గల వాటర్ ట్యాంక్ ఎక్కి సూసైడ్ కి యత్నించగా గద్వాల పోలీసులు కాపాడారు. అయినప్పటికీ తన సమస్య పరిష్కారం కాలేదు అని ప్రస్తుతం తన భార్య, తన పిల్లలు ఎక్కడున్నారో, తన పిల్లలను తన వద్దకు పంపాలని అనేక రకాలుగా ప్రయత్నించిన నరేష్ చివరికి మనస్తాపంతోఈనెల 5వ తేదిన హైదరబాద్ శంషాబాద్ పోలీస్ పరిధిలో ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటిచుకోగ తీవ్రంగా గాయపడిన నరేష్ చికిత్స పొందుతూ ఈనెల 14వ తేదిన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తన తల్లిదండ్రులను ఎంతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని.. నన్ను క్షమించండి. ..ఇక నేను ఈ బాధలు భరించలేను ఒక్కసారి నా పిల్లలను చూడాలని ఉన్నది తనకు జరిగిన అన్యాయం ఏ ఒక్కరికి రాకూడదని, తాను చనిపోయిన తర్వాత అయినా న్యాయం జరుగుతుందని నిర్ణయించుకొని ఈ ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నిస్తున్నాను అని సూసైడ్ నోట్ రాసి పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. నా చావుకు కారణం గద్వాల్ పోలీసులే కారణమంటూ సూసైడ్ నోట్ రాసి తమ వాట్సాప్ స్టేటస్ లో పెట్టుకొని ఆత్మహత్యకు పాల్పడాడు. హైదరాబాద్ లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నరేష్ సోమవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందాడు. అంత్యక్రియల కోసం నరేష్ మృతదేహాని గద్వాలకు తరలించి, స్వగ్రామమైన బూరెడ్డిపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు.

**మృతదేహాన్ని ఇక్కడికి తీసుకరావొద్దు: గద్వాల టౌన్ ఎస్ఐ**

నరేష్ మృతదేహాని భార్య పుట్టినిల్లు అయిన రాణి ఇంటిముందు పెడితే లా ఆర్డర్ సమస్య వస్తోందని



ముందస్తుగా మృతుని కుటుంబ సభ్యులకు గద్వాల టౌన్ పోలీసులు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడటం దుమారం లేపింది. నరేష్ మృతికి నరేష్ భార్య రాణి కారణమని, న్యాయం చేయాలనే దృక్పథంతో రాణి ఇంటికి తీసుక వస్తామని, మృతునికి సొంతిల్లు లేదనన్నా నెపంతో మృతదేహానికి ఇక్కడే అంత్యక్రియలు నిర్వహిస్తామని పోలీసులకు చెప్పడంతో ముందస్తుగా హెచ్చరించడం ఏమిటని కుటుంబ సభ్యులు మండిపడారు. లా అండ్ ఆర్డర్ సాకుతో పోలీసులు బాధితులను బెదిరింపులకు పాల్పడటం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.

**గద్వాలలోని బీసికాలనీలో బీసి కాలనీలో ఉద్రిక్తత వాతావరణం**

చికిత్స పొందుతూ మృతి చెందిన నరేష్ మృతదేహంతో మృతుని కుటుంబ సభ్యులు, బందువులు సోమవారం రాత్రి గద్వాలలోని బీసికాలనిలో గల మృతుని అత్త ఇంటి ముందు మృతదేహాని ఉంచి నిరసన చేపట్టారు. మృతదేహాని ఇక్కడ పెట్టొద్దంటు స్థానికులు అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు అక్కడకి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులకు నచ్చ చెప్పడంతో మృతదేహాని స్వగ్రామైన బూరెడ్డి పల్లికి తీసుకెళ్లి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

# అవగాహనతో అప్రమత్తత..

# నేరాల నివారణకు తొలి అడుగు

**రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్, పోక్సో చట్టంపై ప్రజలకు అవగాహన**

**అత్యవసర సమయంలో డయల్--112.. సైబర్ మోసాలకు 1930**

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15 (ప్రభాత ఉదయం)**



జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం ధరూర్ మండలం రేవులపల్లి గ్రామంలో రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్ దుష్ప్రభావాలు, పోక్సో చట్టం, సీసీ కెమెరాల ప్రాధాన్యత తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించింది. కళాబృందం సభ్యులు ఆయా అంశాలను సులభంగా అర్థమయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే కీలక భద్రతా చర్య అని వివరించారు. హెల్మెట్‌ను సరైన విధంగా ధరించి స్ట్రాప్ బిగించుకోవాలని, వేగాన్ని నియంత్రించుకోవాలని, రహదారి నిబంధనలు పాటించాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపకూడదని స్పష్టం చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే డయల్--112కు సమాచారం అందించాలని, సమాచారం అందిన వెంటనే సమీపంలోని బ్లూ కోల్ట్స్ సిబ్బంది స్పందిస్తారని తెలిపారు. పోక్సో చట్టం ప్రకారం బాలలు, బాలికలపై జరిగే లైంగిక నేరాలకు కఠిన శిక్షలు ఉంటాయని వివరించారు. మహిళలు, బాలికలను ఎవరైనా వేధించినా, ఇబ్బందులకు గురిచేసినా షీ టీమ్ నంబర్ 8712670312కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మోసానికి గురైన వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. బ్యాంకు వివరాలు, ఓటీపీ, పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని తెలిపారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను తెలియజేస్తూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రజలు తమ పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధరూర్ హెడ్ కానిస్టేబుల్ హుస్సేన్, కళాబృందం సభ్యులు రాధమ్మ, రామాంజనేయులు, షీ టీమ్ సభ్యులు లోకేశ్వరి, పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజేఎల్ పి నేత మహేశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు..

## అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ ముసుగులో భారీ దోపిడీ

**బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ధ్వజం**

**శేరిలింగంపల్లి : సెప్టెంబర్ 15, (ప్రభాత ఉదయం)**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ పేరుతో మరో పెద్ద దోపిడీకి తెరలేపుతోందని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మసీద్ బండ బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 17 న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మోడీ ప్రజాసేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకోవడం భారతీయులందరికీ గర్వకారణమని కొనియాడారు. భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో పదో స్థానం నుంచి నాలుగో స్థానానికి చేర్చడంతో పాటు ఆయుధాల దిగుమతిదారుగా ఉన్న భారత్‌ను ఎగుమతిదారుగా మార్చిన ఘనత ప్రధాని మోడీదేనన్నారు. ప్రతీ పౌరుడు "నేను భారతీయుడిని" అని గర్వంగా చెప్పుకునేలా ఆయన పాలన ఉందన్నారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. అనంతరం రాష్ట్రంలో ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 24 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయని, వీటిలో ఇప్పటికే మెజారిటీ భూములు చేతులు మారాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే ఒక ప్రత్యేక జీవో తెచ్చి ఈ భూములను రెగ్యులరైజ్ చేసేందుకు కుట్ర చేస్తోందని, ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ పెద్దల దోపిడీకి కొత్త దారి అని ఆరోపించారు.

**శాసనసభలో గొంతు నొక్కివేత:**

అసెంబ్లీలో 22ఏ భూముల అక్రమాలపై తాము ప్రశ్నిస్తే ప్రభుత్వం మైక్ కట్ చేస్తూ పారిపోతోందని విమర్శించారు. గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ రెండూ ప్రజల ఆస్తులను దోచుకోవడంలో పోటీ పడుతున్నాయని మండిపడ్డారు.

**రెవెన్యూ మంత్రికి అవగాహన రాహిత్యం:**

రాష్ట్ర రెవెన్యూ మంత్రికి 22ఏ నిబంధనలపై కనీస అవగాహన కూడా లేదని ఎద్దేవా చేశారు. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్‌ను అసెంబ్లీలో చదివేందుకు తీవ్ర అవస్థలు పడ్డారని, అసలు ఆయన ఏం చదివారో ఆయనకే తెలియని పరిస్థితి నెలకొందని తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వెనక్కి తీసుకోకపోతే బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజలంతా సుఖసంతోషాలతో, ప్రశాంతంగా వర్ధిల్లాలి

**మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి**

**ఐడీఏ బొల్లారంలోని పలు కాలనీల్లో వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు**

**పటాన్ చెరు,సెప్టెంబర్ 15 (ప్రభాత ఉదయం)**

ఐడీఏ బొల్లారం పరిధిలోని పలు కాలనీల్లో కొలువుదీరిన గణనాథులను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఆయన సందర్శించి, స్వామివారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు, స్థానికులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కొలన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరిపై ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఎలాంటి కష్టాలు, ఇబ్బందులు కలగకుండా, ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరిసి, సమాజంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొనేలా చూడాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. మండపాల నిర్వాహకులు ఉత్సవాలను ఐకమత్యంతో, భక్తిభావంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజల అనంతరం నిర్వాహకులు బాల్ రెడ్డిని శాలువాతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు.






## బొల్లారం డివిజన్‌లో వైభవంగా గణేష్ నవరాత్రులు

**మండపాలను దర్శించి పూజలు చేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు వి.చంద్రారెడ్డి**

**పటాన్ చెరు, సెప్టెంబర్ 15 (ప్రభాత ఉదయం)**

బొల్లారం డివిజన్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా డివిజన్‌లోని పలు కాలనీలలో ప్రతిష్టించిన వినాయక మండపాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వి.చంద్రారెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ బొజ్జ గణపయ్య కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కాలనీవాసులంతా ఐక్యమత్యంతో, భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండపాల సందర్శనకు విచ్చేసిన చంద్రారెడ్డిని ఆయా కాలనీల ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## మధురనగర్‌లో బడి, గుడికి ఉచిత సర్వీస్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 15 (ప్రభాత ఉదయం) :**

గంగాధర మండలం మధురనగర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం, దేవాలయానికి అవసరమైన మరమ్మత్తుల ను ఏడాది పాటు ఉచితంగా చేస్తామని మధురానగర్ తాపీ అండ్ సెంట్రింగ్ వర్కర్స్ కార్మిక సంఘం అధ్యక్షుడు గుంజి మల్లిఖార్జున రావు అన్నారు. ఇందుకు గాను సంఘం నుండి ఒక మేస్త్రిని, లేబర్ ను మరమత్తు పనులకు కేటాయిస్తామని తెలిపారు. తాపీ అండ్ సెంట్రింగ్ వర్కర్స్ కార్మిక సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ వేముల భాస్కర్ నూతన కార్యవర్గన్ని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తూము రాజ్ కుమార్, నాయకులు పెంచాల చందు, పెరుక గవాస్కర్, తూము తిరుపతి, తూము కరుణాకర్, పెరుక మహేష్, సంఘం కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.




## విశిష్ట సేవలకు అంతర్జాతీయ గుర్తింపు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 15 (ప్రభాత ఉదయం)**

రెండవ సౌత్ మల్టిపుల్ కాన్ఫరెన్స్‌లో కరీంనగర్ డిస్ట్రిక్ట్ 137-ఎ అవార్డుల పంటప్రతిష్టాత్మకమైన సౌత్ మల్టిపుల్ కన్వెన్షన్, అంతర్జాతీయ బోర్డు సమావేశం, గణనీయమైన సంఖ్యలో అవార్డులను కైవసం చేసుకుంది. 50 మంది లైఫ్ మెంబర్లను (ఎల్ ఎమ్ ఎఫ్ ) చేర్చుకోవాలనే లక్ష్యాన్ని విజయవంతంగా సాధించినందుకు, డిస్ట్రిక్ట్ గవర్నర్ కొంజర్ల మహేష్ అత్యంత ప్రతిష్టాత్మకమైన "అంబాసిడర్ ఆఫ్ గుడ్‌విల్ అవార్డు (ఎ జి ఎ) "ను అందుకున్నారు-ఇది కరీంనగర్ డిస్ట్రిక్ట్ 137-ఎ కు ఎంతో గర్వకారణం. అదనంగా, డిస్ట్రిక్ట్ గవర్నర్ కొంజర్ల మహేష్ , డిస్ట్రిక్ట్ 137-ఎ మరో ఏడు అవార్డులను అందుకున్నారు. కంపెనీ లైఫ్ మెంబర్స్ సమావేశంలో, డాక్టర్ అలగందుల శ్రీనివాస్ చేసిన విశిష్ట సేవలకు గు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ అధ్యక్షుడు డి.బి.జి. శాస్త్రి, మాజీ అంతర్జాతీయ అధ్యక్షుడు బి. తిరుపతి రాజు, వి. ఎం. రావు, ఎస్.ఎం.సి. ఛైర్మన్ అంజయ్య, అనూప్ మిట్టల్, మరియు అవినాష్ ఓఝ్రాలతో సహా అంతర్జాతీయ, జాతీయ నాయకులు పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా నుండి పాల్గొన్న వారిలో డా. అలగందుల శ్రీనివాస్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఈడ కుమారస్వామి, జిల్లా గవర్నర్ కొంజర్ల మహేష్, అల్లాడి ఆనంద్ కుమార్, అల్లాడి సంగీత, పుల్లాల శ్యామ్ తదితరులు ఉన్నారు. 'అంబాసిడర్ ఆఫ్ గుడ్‌విల్ అవార్డు'ను స్వీకరించిన సందర్భంగా జిల్లా గవర్నర్ కొంజర్ల మహేష్ మాట్లాడుతూ, 50 మంది జీవితకాల సభ్యులను చేర్చుకోవడంలో తన జిల్లా గవర్నర్ బృందంలోని ప్రతి సభ్యుడు చేసిన అపారమైన కృషిని అభినందించారు, ప్రత్యేకంగా డా. శ్రీనివాస్ అందించిన మద్దతు మరియు సేవలను ప్రశంసించారు. ఈ అద్భుతమైన విజయాల సందర్భంగా, కరీంనగర్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ సీనియర్ సభ్యులు, పలువురు ప్రముఖులతో కలిసి జిల్లా గవర్నర్ కొంజర్ల మహేష్‌ను అభినందించి, తమ శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ జిల్లా 137-ఎ సాధించిన ఈ గణనీయమైన విజయాలు అలయన్స్ కుటుంబానికి గర్వకారణమని నాయకులు వ్యాఖ్యానించారు.

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాత ఉదయం)**



వినాయక చవితి శుభసందర్భంగా ఎల్లమ్మబండ వినాయక భక్త బృందం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో నిర్వహించిన వినాయక చవితి పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా వినాయక చవితికి ప్రతి సంవత్సరం ఇరువైఒక్క కేజీల లడ్డును ఎల్లమ్మబండ వినాయక భక్త బృందం వారికి అందిస్తున్న ఎం.డి ఖలీల్ ను శాలువాతో సన్మానించారు. కులమతాలకు అతీతంగా ప్రతి సంవత్సరం వినాయకుని లడ్డు ప్రసాదాన్ని అందిస్తున్న ముస్లిం సోదరుడైన ఖలీల్ ను వెంకటేష్ గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శశిధర్ పట్వారీ, చిన్నోళ్ల శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, సంపత్, కటిక రవి, దుర్గేశ్, భవాని, శ్రీకాంత్, యాకయ్య, కృష్ణ, పృథ్వీ, రాము, రవీందర్, వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన విఘ్నేశ్వరుని దర్శించుకున్న

**పద్మ వెంకటేశ్వర్ రెడ్డి మాజీ జడ్పీటీసీ**



**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15 ( ప్రభాత ఉదయం)**

గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం తాటికుంట గ్రామంలో వినాయకుని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి ఆశీస్సులను పొందారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గంజిపేట రాజు ,ఉపసర్పంచ్ వీరేశ్ గౌడ్,గోపాల్ రెడ్డి శివారెడ్డి క్రిష్ట రాజు రమేష్ తరుణ్ మునీర్ ,తిరుమలేష్ ,గోవిందు,లక్ష్మీనారాయణ,సంజీవ్,రామ్,వీరేష్,అంజి,రాఘవేంద్ర,నవిన్,రంగస్వామి,భీమేష్, ప్రభాకర్ ,నరసింహ, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608